
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, డిసెంబర్ 24, 2025


## జోగులాంబ దేవాలయంను
# దర్శించుకున్న గవర్నర్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ అష్టాదశ శక్తిపీఠాలలో 5వ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం రోజున శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాలతో పూర్ణకుంభంతో

-మిగతా 2లో..

## కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు
# యాసంగి భరోసా

**- ఐదు విడతలుగా సాగునీరు జనవరి 5న తొలి విడత విడుదల**



2 లో

## తీరిక దొరికింది
# తీరం పిలిచింది

**-సోమశిల బ్యాక్ వాటర్‌లో మంత్రి జూపల్లి విహారం**

**విధులకు విరామం ప్రకృతితో మంత్రి ముచ్చట కుటుంబంతో ఆహ్లాదం**

**-కుటుంబ సమేతంగా సోమశిల కృషా నది తీరంలో సందడి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**-కృష్ణమ్మ ఒడిలో సేదతీరి సోమశిల అందాలకు ముగ్ధులై స్వయంగా బోటు నడిపి చేపలు పట్టి సందడి.**

**కొల్లాపూర్ డిసెంబర్ 23 ప్రజాజ్యోతి**
నిత్యం అధికారిక పర్యటనలు అభివ ృద్ధి సమీక్షలు రాజకీయ కార్యకలాపాలతో తీరిక లేకుండా గడిపే పర్యాటక సాంస్క ృతిక శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావు. మంగళవారం స్వల్ప విరామం తీసుకున్నారు పదవీ బాధ్యతల ఒత్తిడిని పక్కన పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిల క ృష?మ్మ ఒడిలో ఆహ్లాదంగా గడిపారు నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన సోమశిల వద్ద క ృషా? నది బ్యాక్ వాటర్స్‌లో ఆయన జల విహారం చేశారు ఉదయం కుటుంబ సమేతంగా సోమశిలకు చేరుకున్న మంత్రి క ృషా? నది బ్యాక్ వాటర్ లో బోటు షికారు చేశారు. బ్యాక్ వాటర్ లో



-మిగతా 2లో..

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట
# చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్‌పాటిల్**




**నాగర్ కర్నూల్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరము లో రోడ్ భద్రత కమిటీ సమావేశం లో రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులను ఆదేశించారు .నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి.అమరేందర్,

-మిగతా 2లో..

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట

# చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలనునియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అతివేగమే ప్రధాన కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లు అయిన నెల్లికోండి స్టేజీ, మంగనూరు, పాలెం, బిజినపల్లి, లింగసానిపల్లి, గుమ్మకొండ, తాడూర్, పెద్దకొత్తపల్లి చౌరస్తా, వెల్దండ చెరుకూరు గేట్, కోట్ర, బీపీనగర్, వంగూరు, కల్వకుర్తి తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు ఇంకా ఎందుకు జరుగుతున్నాయో అధ్యయనం చేసి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి వెడల్పు పెంపు, స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్ బోర్డులు, హెచ్చరిక సూచిక బోర్డులు, క్యాట్ ఐస్, సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలకు సూచించారు.హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖను ఆదేశించారు. జాతీయ రహదారులకు సమీప గ్రామాల్లో సీపీఆర్ శిక్షణ ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. రహదారులపై పశువుల సంచారం నివారించేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పంచాయతీ, పశువర్ధక శాఖలను ఆదేశించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ గేట్ వద్ద తత్కాలిక బస్టాప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌కు ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. హెల్మెట్ లేకుండా కలెక్టరేట్ ఆవరణలోకి ఎలాంటి ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇవ్వరాదని, ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.
జనవరిలో నిర్వహించే రోడ్డు భద్రత వారోత్సవాలు, మాసోత్సవాల్లో హెల్మెట్ ర్యాలీలు, వాక్‌థాన్, రంగోలి పోటీలు, ప్రతిజ్ఞలు, ఆరోగ్య శిబిరాలు, పాఠశాలల్లో వ్యాస, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు.
జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ,%ా%. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు చేపడతామని తెలిపారు. విరివిగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో భద్రతాపరమైన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో ఆర్టిఏ మెంబర్ గోపాల్ రెడ్డి, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు ఆర్డీవోలు, డీఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు

# యాసంగి భరోసా

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతులకు యాసంగి సీజన్‌లో సాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేసింది. మంగళవారం మహబూబ్‌నగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో ఐదు విడతలుగా సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. తొలి విడతగా జనవరి 5వ తేదీన నీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంట ప్రణాళికను నీటి షెడ్యూల్‌కు అనుగుణంగా రూపొందించుకోవాలని సూచించారు.
ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రాజెక్టులోని ప్రస్తుత నీటి నిల్వలు, కాలువల నిర్వహణ, పంపిణీ విధానంపై వివరాలు వెల్లడించారు. సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా యాసంగి సీజన్‌ను విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# తీరిక దొరికింది తీరం పిలిచింది

బోటుపై ప్రయాణిస్తూ ప్రకృతి సౌందర్యాన్ని తిలకించి ముగ్ధులయ్యారు.నిత్యం ప్రోటోకాల్స్ మధ్య ఉండే ఆయన తన తోబుట్టువులు మనవలు మనవరాళ్లు ఇతర కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ సెల్ఫీలు దిగుతూసేదతీరారు.సోమశిల బ్యాక్ వాటర్ లో పర్యటించిన మంత్రి ఈసారి కేవలం ప్రయాణికుడిగానే పరిమితం కాలేదు పర్యాటక శాఖ మంత్రి హోదాలో కాకుండా ఒక సాహస యాత్రికుడిలా మారి స్వయంగా బోటు స్టీరింగ్ పట్టి కృష? జలాలపై విహరించారు. అలలను చీల్చుకుంటూ ఆయన బోటు నడుపుతుంటే కుటుంబ సభ్యులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.జల విహారంలో భాగంగా మంత్రి జూపల్లి కాసేపు గాలం పట్టి చేపలు పట్టారు.ఎంతో ఓపికగా వేచి చూసి గాలానికి చేప చిక్కినప్పుడు ఆయన ముఖంలో కనిపించిన చిరునవ్వు, ఒక సామాన్య పర్యాటకుడి సంతోషాన్ని తలపించింది.సందరరేగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ. సోమశిల అదుతేమైన పర్యాటక క్షేత్రం. ఇక్కడి ప్రశాంతత మనసులోని అలసటను దూరం చేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ బిజీ జీవితం నుంచి కొద్దిగా సమయం కేటాయించి కుటుంబంతో ఇలాంటి ప్రకృతి సిద్ధమైన ప్రదేశాలను సందర్శించాలి అని పేర్కొన్నారు. మంత్రి రాకతో సోమశిల తీరంలో సందడి నెలకొంది. తమ మధ్యలో మంత్రిని చూసిన స్థానిక పర్యాటకులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.



## జోగులాంబ దేవాలయంను

# దర్శించుకున్న గవర్నర్



ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ కూడా చేశారు.అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు.వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ కు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, దేవాదాయ శాఖ కమిషనర్ డా.ఎస్.హరీష్,ఐ.ఏ.ఎస్.జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,ఎస్పీ శ్రీనివాస రావు,అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,డి సిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్,గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుందూ,గవర్నర్ ఏడీసీ కాంతిలాల్ పటేల్,ఐ.పి.ఎస్,గవర్నర్ సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు,గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, డిఎస్పీ మొగలయ్య, పురావస్తు శాఖ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి,ఆర్డీవో అలివేలు,ఈ.ఓ దీప్తి,తహసీల్దార్ మంజుల,హార్టికల్చర్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ



**గద్వాల డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**
జోగులాంబ గద్వాల జిల్లా:తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ టి శ్రీనివాస రావు, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గవర్నర్ కి పూల మొక్కను అందజేశారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనతో గవర్నర్ కి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ ఐడీఓసీ ఆవరణంలో ఏర్పాటుచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చేనేత మరియు జౌళి శాఖ చేనేత వస్త్రాల ప్రదర్శనను, స్వయం సహాయక బృందాల ఉత్పత్తుల స్టాళ్లను, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రదర్శనను, మహిళా అభివృద్ధి అండ్ శిశు సంక్షేమ శాఖ డ్రైఫ్రూట్స్ స్టాల్‌ను, పట్టణాభివృద్ధి శాఖ చార్టులను మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య అవగాహన ప్రదర్శనను పరిశీలించారు.





# పెండింగ్ బకాయిలు చెల్లించాలి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**
ఆశాలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 27న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టావుని,అప్పటివరకు లీప్రసీ సర్వే కూడా చెబట్టబోమని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశాలకు అన్ని రకాల పనులకు పారితోష్కారిస్తామని వాగ్దానం చేసిన ప్ర భుత్వం, అమలు చేయడం లేదని దీనిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సీల ముందు నిరసనలు తెలిపారు. ధర్నా అనంతరం వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సావిత్రి ,అమృత, యాదమ్మ ,నిర్మల, పద్మ ,హైమావతి, రాజేశ్వరి, నహేదా, ఎల్లమ్మ అరుణా పుష్ప , శివ లీల, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజే సేవా బాటలో సర్పంచ్ సత్యమ్మ

**- అఖిలపక్ష సమావేశం పాఠశాల తనిఖీ మొక్కల నాటడంతో పాలనకు శ్రీకారం**

**- ఉద్మలగిద్ద గ్రామ సర్పంచ్ సత్యమ్మ**



**దామరగిద్ద డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని ఉద్మలగిద్ద గ్రామ నూతన సర్పంచ్ సత్యమ్మ తొలి రోజు నుంచే సేవా కార్యక్రమాలతో పాలనకు నాంది పలికారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమను సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులుగా భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని పార్టీలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతామని సత్యమ్మ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామ



పాఠశాలను సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో దీనిని అత్యవసరంగా పరిష్కరిస్తామని సత్యమ్మ భరోసా ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాయప్ప, వార్డు సభ్యులు భీమేష్ హన్మంతు మధు లక్ష్మి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ సీపీఐఎంఎల్ (మాస్‌లైన్) జిల్లా నాయకులు రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు వీరప్ప సీపీఎం గ్రామ కార్యదర్శి ప్రకాష్ వెంకటప్పతో పాటు పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

# పేద కూలీలపై కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదం






## మల్దకల్ లో ఉపాధి హామీ కూలీల ర్యాలీ,ధర్నా

**మల్దకల్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్):**
కేంద్ర ప్రభుత్వం పేద కూలీలపై ఉక్కిపాదం మోపుతోందని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ జి.నర్సిములు,నాయకులు టి. పద్మ,ఎం.వినోద్ ఆధ్వర్యంలో మంగళవారం మాల్దకల్‌లో ఉపాధి హామీ కూలీలు ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు 48 మంది ఉపాధి హామీ కూలీలతో కలిసి "విబిజిఆర్-ఏఎంజి ఉపాధి పథకం వద్దు%-%పాత ఉపాధి హామీ పథకమే కొనసాగాలి" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, తహసీల్దార్‌కు మరియు మండల అభివృద్ధి అధికారి సూపరింటెండెంట్ నరసన్నకు మెమోరాండం అందజేశారు.ఈ మెమోరాండాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పంపించాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హక్కుగా మారిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టి, దానిని పూర్తిగా రద్దు చేయాలనే నిర్ణయం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన కుర్రదాడిగా అభివర్ణించారు. పరిమిత నిధులతో ఆరకూర ఉపాధి కల్పించే ఉద్దేశంతో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)' పేరుతో విబిజిఆర్-ఏఎంజి అనే కొత్త పథకాన్ని తీసుకురావడం తగదని అన్నారు.ఉపాధి హామీ చట్టం అమలుకు ముందు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలను ఏకం చేసి ధర్నాలు,ర్యాలీలు, నిరాహార దీక్షలు నిర్వహించిన ఫలితంగా పార్లమెంట్‌లో 90 గంటల చర్చ జరిపి,2005 ఫిబ్రవరి 2న,ఆంధ్రప్రదేశ్ నార్పల్లి మండలం బండ్లపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాల పేరుతో సంవత్సరానికి 125 రోజులు మాత్రమే ఉపాధి కల్పిస్తామని చెప్పడం అన్యాయమని,యూనియన్ తరఫున ప్రతి కూలీకి ఒక ఆర్థిక సంవత్సరంలో 200 రోజులు పని కల్పించడంతో పాటు రోజుకు రూ.950 కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వజ్రమ్మ,గోవిందమ్మ,సుశీలమ్మ,పద్మమ్మ,జ్యోతి,కమలమ్మ,వెంకటమ్మ,రాములవ్మ,తిమ్మక్క,తిక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిపై ఆశలు... నూతన సర్పంచ్ కు ప్రధానోపాధ్యాయుల సన్మానం

**కృష్ణ డిసెంబర్ 23/(ప్రజాజ్యోతి)**
కృష్ణ మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానం నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయించాలని నూతన సర్పంచ్‌ను ప్రధానోపాధ్యాయులు మోహన్ కోరారు.పాఠశాల భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ అవసరం ఎంతో ఉందని ఆయన తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన నూతన సర్పంచ్, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ సంగోళ్ల వెంకటేష్, ఉప సర్పంచ్, దుకాణం శ్రీను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, సరస్వతమ్మ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మోహన్ ఉపాధ్యాయులు డాక్య నాయక్ శివాజీ వంట కార్మికులు స్లీపర్లు కుశలమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- శాంతి, సోదరభావం నింపే పండుగ కావాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి, డాక్టర్ సామ్యేల్, డాక్టర్ జె. రాంమోహన్‌కు కేక్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో శాంతి, సౌఖ్యం, సోదరభావాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. మతాల మధ్య ఐక్యతను బలపరచే పండుగగా క్రిస్మస్ నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్, డాక్టర్ సామ్యేల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, సిజె బెనహర్, అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాషెద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

**- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం-2025ను మంగళవారం మహబూబ్ నగర్‌లోని స్థానిక శిశుగృహలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తోందని, వారికి అవసరమైన సౌకర్యాలు, పథకాలు సమర్థంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కోసం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అలాగే సమాజ సేవలో విశేష కృషి చేసిన దివ్యాంగులను సన్మానించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, దివ్యాంగుల సంఘాల నాయకులు, జిల్లాలోని పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



# కార్యకర్తల ఐక్యతకు నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం

**– అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలు**
**–డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాబలం, కార్యకర్తల ఐక్యత, నాయకత్వ సమన్వయానికి నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల్లో సాధించిన ఘన విజయం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్‌ల అభినందన సన్మాన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్ నగర్ మరియు హన్వాడ మండలాల్లోని 60 సర్పంచ్ స్థానాలకు గాను 40 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ద్వారా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఉన్న ఐక్యతేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తమ స్థాయిలో కష్టపడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారని, వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు.

డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని, అందువల్లే అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలు గెలుచుకున్నామని అన్నారు. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారాల సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ఈ గెలుపు పూర్తిగా ప్రజలు అందించిన గెలుపేనని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడం ఆనందకరమని పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, నాయకులు వినోద్‌కుమార్, చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, ఎం. సురేందర్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, ఆనంద్ కుమార్ గౌడ్, లింగం నాయక్, అజ్మత్ అలీ, ఫయాజ్, ఆవేజ్, కృష్ణయ్య, నాగరాజు, మహేందర్, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, మైత్రి యాదయ్య, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బాంగ్లాదేశ్ దిష్టి బొమ్మ దగ్ధం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండ,ఇటీవల దీపు చంద్ర కిరాతక హత్యను ఖండిస్తూ మతోన్మాద జీహాదీ గుండాలకు వ్యతిరేకంగా నారాయణ పేట్ జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి బాంగ్లాదేశ్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో జరుగుతున్న హిందువులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ బంగ్లాదేశ్లో మైనారిటీలైన హిందువులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. భారతదేశంలో మైనారిటీలకు ఏ చిన్న సంఘటన జరిగిన మేమున్నామంటూ మాట్లాడే సేక్యులర్స్ వాదులు ఇప్పుడు ఎక్కడున్నారని అన్నారు. భారతదేశం సహ మత సమ్మేళనం అని ఒక్క హిందువులే భావిస్తున్నారని ఏ ఒక్క మతానికి సమాంత ప్రేమ లేదన్నారు అదేవిధంగా వెస్ట్రన్ దేశాలు ఇస్లాం రాడికల్స్ తీవ్రవాదులు అక్కడు న్న హిందూ మైనార్టీల పైదాడులు చేసిన భారతదేశం లో సెక్యులర్ వాదులు ఖండించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఏబీవీపీ, బికేఎస్, అయ్యప్ప స్వాములు, పట్టణ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న లెప్రసి పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలి

**–కనీస వేతనం 26000 ఇవ్వాలి**
**–బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**




**కొల్లాపూర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి పిహెచ్సి ముందు ఆశా వర్కర్లకు పెండింగ్లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి అనంతరం పీహెచ్సీ హాస్పిటల్ డాక్టర్ శ్రీశైలంకి వినతి పత్రం సమర్పించుకున్నారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వే కొనసాగించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరియైన చర్య కాదని ఆయన సందర్భంగా అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు మళ్లీ సర్వే నిర్వహించాలని పీహెచ్ సి ల వారీగా ఆశాలపై ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని చేసిన పనికి పారితోషకం చెల్లిస్తేనే అదనపు పని కొనసాగిస్తామని ఆయన సందర్భంగా అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డ్యూటీలు నిర్వహిస్తే ఇంతవరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ నెలలో మూడు దఫాలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తే ఇప్పటివరకు ఒక రూపాయి చెల్లించలేదని ఆయన అన్నారు. అదేవిధంగా గతంలో నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించ లేదని ఆయన అన్నారు.అదేవిధంగా ఏఎన్సి టీబీ టార్గెట్ రద్దు చేయాలని సబ్ సెంటర్లో ఓపి డ్యూటీలను రద్దు చేప్రతినెల ఆశ బిల్ పేపర్స్ కు సర్వేకు సంబంధించిన సామాగ్రి అధికారులు ఇవ్వాలని ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్ అధికారులు ఇవ్వకుండా ఆశలతో తెప్పిస్తున్నారని పూనం క్లాత్ క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ వెంటనే చెల్లించాలని ఆశా డే సందర్భంగా ఆశలకు ఇచ్చే వ్యాక్సిన్ను సబ్ సెంటర్లు వారిగా డోర్ డెలివరీ చేయాలని అనేక పిహెచ్సి లలో అధికారుల సిస్టర్లు మెడికల్ ఆఫీసర్లు ఆశాలను అనేక రకాల కారణాలతో ఇబ్బందులు పెడుతూ వారిని దూషిస్తున్నారని ఆయన అన్నారు హెచ్చరించారు కార్యక్రమంలో .ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సిఐటియు పెంట్లవెల్లి మండల కన్వీనర్ శివ లీల, నాయకురాలు లక్ష్మీ, దేవమ్మ, రాధా, జ్యోతి, ఇందిరమ్మ, అరుణ, లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, ఉమాదేవి, స్వరూప, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు కొండాపూర్ గురుకులం విద్యార్థులు ఎంపిక




**డిసెంబర్–23 ధన్వాడ (ప్రజా జ్యోతి)**
నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికై గౌరవం సాధించారు ఈ నెల 25 నుంచి 28 వరకు కర్ణాటక రాష్ట్రం మంగళూరులో జరగనున్న 69వ జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ఐ 19 సంవత్సరాల లోపు బాలుర నెట్‌బాల్ పోటీలకు వీరు ఎంపికయ్యారు

కొండాపూర్ గిరిజన గురుకులంలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న గణేష్ మొదటి సంవత్సరం చదువుతున్న మహేష్‌లు తెలంగాణ రాష్ట్ర 19 సంవత్సరాల లోపు బాలుర నెట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు

గత నెల మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో వీరు ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు ఫస్ట్ రన్నర్–అప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు వారి ప్రతిభకు గుర్తింపుగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు

ఈ సందర్భంగా విద్యార్థులను కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు హౌస్‌మాస్టర్ పురుషోత్తం లక్ష్మయ్యతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు

# మేదరులు రాజకీయంగా ఎదగాలి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మేదరి సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులకు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మహేంద్ర మేదరి సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గోపాలపేట మండలం బుద్దారం గ్రామ వార్డు మెంబర్‌గా ఎన్నికైన శాస్త్రి పావని శ్రావణ్ కుమార్, కొత్తకోట మండలం అప్పరాల గ్రామ వార్డు మెంబర్ తోకల అజయ్ కుమార్, మదనాపురం మండలం వార్డు మెంబర్ ప్యారసాని మహేందర్, పెద్దమందడి మండలం జంగమాయపల్లి గ్రామ వార్డు మెంబర్‌గా గెలిచిన శాస్త్రి పెద్ద శాంతయ్యలను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా మేదరి సంఘం నాయకులు మాట్లాడుతూ మేదర కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ వృత్తులకు ఆధునికతను జోడించి, సామాజిక%–%రాజకీయ సంస్థల ద్వారా సంఘటితమై నాయకత్వ స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే వ్యాపార, ప్రభుత్వ రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్యారసాని సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యారసాని ఆంజనేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపల్లె బాలయ్య, ప్యారసాని వెంకటేశ్వర్లు, ప్యారసాని శ్రీనివాసులు, ప్యారసాని వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు తోకల వెంకటయ్య, పోలేపల్లె ఆంజనేయులు, మండల అధ్యక్షుడు శాస్త్రి లక్ష్మయ్య, బాలయ్య, నరేష్ కుమార్, రాజు, రాములు, జిల్లా అధ్యక్షురాలు దాసరి అంజనమ్మ, ప్రధాన కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు విద్యతోపాటు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

-గ్రామీణ పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలి

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 23ప్రజా జ్యోతి**

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్లజాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.మంగళవారం తాడూర్ కేజీబీవీ విద్యార్థినులకు పర్యావరణ హిత సానిటరీ కప్స్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆడపిల్లలు బాల్యం నుంచి యుక్తవయసులోకి వచ్చే నాటి నుండి రుతుచక్రం ప్రారంభం అవుతుందని,శరీరంలో పలు మార్పులు చోటుచేసుకోవడం సహజమని,ఆ మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ,వాటిపై అమ్మాయిలు జాగ్రత్తలు తీసుకోవాలని బాలికలు విద్యతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని యుక్త వయసులో చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి జీవితానికి బాటలు వేసుకోవాలని,ఈ వయసులో ఆకర్షణలు సహజంగా ఉంటాయని వాటిని అధిగమిస్తేనే జీవితంలో రాణించడం సాధ్యమవుతుందని,బాలికల్లో వచ్చే మార్పులను సరైన అవగాహనతో ఎదుర్కొనేందుకు నాసా కిట్స్ ఎంతో సహాయపడతాయని ఈ కిట్స్‌లో శానిటరీ న్యాప్కిన్లు,సబ్బులు,అవసరమైన వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన సామగ్రి ఉండటం వల్ల,రుతుచక్రం సమయంలో పరిశుభ్రత పాటించడంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.

**అమ్మాయిలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూఅమ్మాయిలు చదువుతోపాటు ఆరోగ్యం పట్లప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉండాలని,ఎలాంటి చెడుఅలవాట్లకు లోను కాకుండా విద్యపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.అమె రికా తెలుగు అసోసి యేషన్ అధ్యక్షులు జయంత్ చెల్లా మాటాడుతూ సమాజంలోని బాలికలకు ఆరోగ్యం మరియు విద్య పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి ంచడం తోపాటు మెరుగైన సమాజానికి తమ వంతు సహకారాలు అందజే స్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్,జిల్లా వైద్యాధికారి రవి నాయక్, కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి, తాడూరు మండల విద్యాధికారి త్యాగరాజు గౌడ్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ,విద్యార్థులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి





## -జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 29, 30 తేదీల్లో జరిగే నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓలు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో ఏర్పాటు చేసిన ముందస్తు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయాలి అన్నారు.ప్రతి ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలతో విధిగా హాజరయ్యేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా స్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనను రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా అందరుసమన్వయంతో పనిచేసి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా కోఆర్డినేటర్లు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి, కిరణ్, వెంకటేశ్వర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీఏలు విడుదల చేయాలి : టీఎస్ యూటీఎఫ్

**చిన్నంబావి, డిసెంబరు 23 : (ప్రజాజ్యోతి)**

టీఎస్ యూటీఎఫ్ చిన్నంబావి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా ఏ. లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షులుగా భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కె. శివశంకర్, కోశాధికారిగా డి. బాలరాజు లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సి.హెచ్. రామకృష్ణ, సాలెహ, ప్రధాన సలహాదారులుగా టి. వెంకటేశ్వర్లు, యాదయ్యలు వ్యవహరించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా జి. దేవమ్మ, కె. ఉమావతి, జి. పార్వతి, కె. పుష్పావతి, కె. రమేష్ బాబులు ఉన్నారు. సమావేశంలో నూతన అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను వెంటనే విడుదల చేసి, పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు



# విధి నిర్వహణలోనే ముగిసిన 33 ఏళ్ల సేవా ప్రయాణం

హోంగార్డ్ ఏ.స్వాములు అకాల మృతి”





**గద్వాల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగుళాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ నెం.15 ఏ.స్వాములు మంగళవారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు.1993 ఫిబ్రవరి 16న, హోంగార్డ్‌గా ఉద్యోగంలో చేరిన ఆయన,దాదాపు 33 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలందించారు.2028 జూలై 1న పదవీ విరమణకు ఇంకా సమయం ఉండగానే ఆయన మృతి చెందడం శాఖను తీవ్ర విషాదంలో ముంచింది.కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం శాఖనుకోట గ్రామానికి చెందిన స్వాములుకి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.విధి పట్ల నిబద్ధత,క్రమశిక్షణతో ఆయన చేసిన సేవలు పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి రూ.10,000/-ను ఆర్.ఎస్.ఐ.చంద్రకాంత్ ద్వారా మృతుడి భార్య కళావతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ.చంద్రకాంత్ తో పాటు తోటి ఉద్యోగులు కృష్ణ,రాజు,నరసింహుల మరియు అలంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని,మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ

-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్యపాఠశాలలో ప్రతి సంవత్సరం నాసా కాంటెస్ట్ లోవిద్యార్థులను భాగస్వాములను చేసి గ్రూపులుగా విభజించి వారికి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ వారు పూర్తిచేసిన ప్రాజెక్టులను అమెరికాలో గల నాసా సంస్థకు పంపించడం జరుగుతుంది.అందులో భాగంగామంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్లపంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేష్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి విద్యార్థులలో అంతరిక్షం పై అవగాహన ను కల్పించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంఅభినందినీయమని నాసా కాంటెస్ట్ 2025-26 లో పట్టణానికి మొదటి బహుమతి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజీవ్ ప్రియదర్శన్,అకాడమిక్ కోఆర్డినేటర్ శివరాం రెడ్డి,అకాడమిక్ డీన్ చంద్రశేఖర్,ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు,నాసా ఇంచార్జ్ స్వాతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులుపాల్గొన్నారు.



# కొల్లాపూర్ కోయంబత్తూర్‌గా అభివృద్ధి జరగాలంటే బిజెపి ఎమ్మెల్యే గెలవాలి

### కొల్లాపూర్ కోటపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

### బిజెపి పార్టీ సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు సన్మానం



**కొల్లాపూర్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి**
పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తరఫున గ్రామాలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ గెలుపొందిన వారిని భారతీయ జనతా పార్టీ శాలువాలతో అభినందించిన నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు.నియోజకవర్గలో ఉన్న గ్రామాలలో బిజెపి బలపరిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల గెలుపొందిన వారికి భారతీయ జనతా పార్టీ తరఫున శాలువాలతో సన్మానం.సర్పంచులు -07.ఉప సర్పంచులు -16.వార్డు సభ్యులు-90.కొల్లాపూర్ లోటస్ ఫంక్షన్ హాల్లో జరిగిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచ్,వార్డు మెంబర్లకు ఆత్మీయంగా సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు,కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు.కొందరు దుష్ప్రచరకుల దృష్టిలో బీజేపీకి దళితులు మద్దతు ఉండదు అనే నానుడిని కోల్లాపూర్ నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచులు ఏడు మంది సర్పంచిల్లల్లో ఐదుగురు దళితులు గెలుపొందారు.సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు ఎల్లేని సుధాకరన్న.గ్రామంలో అధికారంలో ఏపార్టీ రావాలన్న ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బీజేపీ మద్దతు కావాలనే ప్రభావం ఉంది.కార్యకర్తలందరు ఇదే ధైర్యంతో ముందుకు సాగితే రాబోయే సార్వతిక ఎన్నికల్లో కొల్లాపూర్ కోటపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టంచేశారు.

అనంతరం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కోసం నిత్యం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుతూ వారికి మరొక్కసారి శుభాకాంక్షలు తెలిపారు ఎల్లేని సుధాకర్ రావు.

కార్యక్రమంలో ఎల్లేని సుధాకరన్నతో పాటు సర్పంచ్,వార్డు సభ్యులు,మరియు ఉప సర్పంచ్,బీజేపీ రాష్ట్ర,జిల్లా, మండల,పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెక్నాలజీ యుగానికి శ్రీకారం చుట్టిన వ్యవసా విస్తరణ అధికారి- గణేష్



**వెల్దండ (ప్రజా జ్యోతి ) డిసెంబర్ 23:**
తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో రైతుల కోసం ప్రవేశపెడుతున్న ప్రతి స్కీమును ప్రజల్లోకి మరింత వేగంగా మరియు ప్రభావంతంగా చేరడానికి, గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్ మరియు సర్పంచ్, ఉప సర్పంచ్ లు కూడా బాధ్యత వహించాలని వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు ఫోన్ నెంబర్ మరియు సంతకాలు సేకరించి వాట్సాప్ గ్రూప్ ద్వారా వార్డ్ మెంబర్లు తన వార్డులో ఉన్న రైతులకి, అదేవిధంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు గ్రామంలోని రైతులకి అగ్రికల్చర్ లో వచ్చిన ప్రతి స్కీము గురించి తెలియజేయాలన్నారు. దీనికోసం కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామని వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ తెలియజేశారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్23:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని దామగన్ పూర్ గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన ఘటన వెలుగులోకి వచ్చింది.బలిజ వీరేష్,తండ్రి బసంతప్ప గారి ఇంట్లో అద్దెకు నివసిస్తున్న శ్రీ శశిధర్, తండ్రి శరణప్ప అనే వ్యక్తి తన ఇంట్లో పిడిఎఫ్ బియ్యాన్ని దాచిపెట్టినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మొత్తం 59 సంచుల పిడిఎఫ్ బియ్యం పట్టుబడగా, వాటి బరువు 29 క్వింటాళ్లు 40 కేజీలుగా నిర్ధారించారు. అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని అధికారులు సీజ్ చేసి, నాగిరెడ్డిపల్లి డీలర్ శ్రీమతి లలిత గారి రేషన్ షాప్ నంబర్ 4605005కు అప్పగించి రశీదు పొందారు.

ఈ ఘటనకు సంబంధించి శశిధర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి,చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలకు కాలం చెల్లింది

### - కాంగ్రెస్ పాలనపై లక్ష్మా రెడ్డి ఘాటు విమర్శలు




**మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, అబద్ధపు హామీలు ఖాళీ ప్రకటనలతో ఇక ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదని బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మా రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై గాటుగా వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లబ్ధికే పరిమితమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, పేదల సమస్యలపై మాట్లాడాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షంపై నిందలు మోపడం తప్ప చేసిందేమీ లేదన్నారు.

తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలనలో సాధించిన అభివ ృద్ధిని మరచిపోలేదని, సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల విషయంలో బీఆర్ఎస్ చూపిన పనితీరే ఇందుకు నిదర్శనమని లక్ష్మా రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివ ృద్ధి నిలిచిపోయిందని, పరిపాలన దిశ తప్పిందని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించడం అవసరమని, ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గట్టిగా నిలదీస్తామని లక్ష్మా రెడ్డి హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాల అక్షర స్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23:**
జోగులాంబ గద్వాల జిల్లా లోజిల్లాస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి గెలుచుకున్న గద్వాల విశ్వం అక్షర స్కూల్ విద్యార్థులు ఈనెల 22వ తేదీ జిల్లా స్థాయిలో జరిగిన 2025-26 సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో విశ్వం అక్షర స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారని కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ తెలిపారు.పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు వంశీక,లక్ష్మీ, ప్రణీత,సుస్థిర వ్యవసాయం అనే విభాగంలో ప్రథమ బహుమతి సాధించి స్టేట్ లెవెల్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అవడం జరిగింది.

ఈ సందరరేగా పాఠశాల విద్యార్థులను కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ ప్రత్యేకంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# చిన్నంబావి మండలంలో బెక్కెం గ్రామ చెరువులో మృతదేహం లభ్యం

## జటప్రోల్ వాసి నరసింహగా గుర్తింపు

### -పోలీసులు దర్యాప్తు పోస్టుమార్టం పూర్తి







**చిన్నంబావి, డిసెంబర్ 23: (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామపంచాయతీ శివారులో గల చెరువులో ఓ వ్యక్తి మ ృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై చిన్నంబావి పోలీస్ స్టేషన్ ఎస్సై, ఏ. నాగరాజు వివరాలు వెల్లడించారు.జటప్రోల్ గ్రామానికి చెందిన సులిగిరి నరసింహ (70) ఈ నెల 22వ తేదీ నుంచి కనిపించడంలేదని ఆయన కూతురు చిట్టెమ్మ (48) పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.మంగళవారం ఉదయం బెక్కెం గ్రామ శివారులోని చెరువులో మ ృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీస్ బ ృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు మ ృతదేహాన్ని సులిగిరి నరసింహ దేనని గుర్తించారు.వనపర్తి జిల్లా నుంచి డాక్టర్‌ను పిలిపించి సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. డాక్టర్ ప్రాథమిక నివేదిక ప్రకారం మ ృతి జరిగి రెండు నుంచి మూడు రోజులు అయి ఉండవచ్చని తెలిపారు.మ ృతికి సంబంధించి అనుమానాస్పద పరిస్థితులు లేవని, మ ృతుడికి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో కాలక ృత్యాల కోసం చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మ ృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. గతంలో కూడా పలుమార్లు ఇంటి నుంచి తప్పిపోయిన ఘటనలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై ఏ. నాగరాజు తెలిపారు

# క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

క్రైస్తవుల సంక్షేమ అభివృద్ధికి తాను ఎప్పుడు కట్టుబడి ఉంటారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ క్రైస్తవుల అభివృద్ధి కోసం పాటుపడి ఉందని అందులో భాగంగానే క్రిస్మస్ వేడుకలు నిర్వహించడానికి రెండు లక్షల రూపాయలను కేటాయించిందన్నారు. క్షేత్రస్థాయిలోని చర్చలకు సైతం 30 వేల రూపాయలు మంజూరు చేసిందని నిర్వాహకులు అందుకు సంబంధించిన నిబంధనను పాటిస్తూ వాటిని బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకొని తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న చర్చిల అభివృద్ధికి తాను సహకారం అందిస్తానని నిర్వాహకులు అందరూ చర్చిల బాగు కోసం కావలసిన పనుల నివేదికను తయారు చేసేవల్సిందిగా ఆయన వారికి సూచించారు. రెండు ఎకరాల్లో క్రైస్తవ సంఘ భవన నిర్మాణం కోసం గ్రేవ్ యార్డ్ కోసం తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం జిల్లా



అధికారి అఫ్జలుద్దిన్, ఉప కలెక్టర్ శ్రావ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, క్రైస్తవ సోదరులు బెంజిమెన్, జానప్ప జాన్, రాజు, గోర్లు అనిల్ గంధం బాలరాజు వేణు శ్రీకాంత్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫేర్ లో శివ శివాని స్కూల్ విద్యార్థులకు పథకాల పంట





**గద్వాల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈ నెల 22 నుండి 23 వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్సెఫేర్ లో శాంతినగర్ శివ శివాని విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. జూనియర్ విభాగంలో గ్రీన్ రైజ్ ఫ్యూచర్ జోన్ ప్రదర్శనకు గాను జిల్లా మొదటి స్థానం, చిత్రలేఖనంలో వికసిత భారత్ 2047 లో ప్రతిభ చూపి జిల్లాలో మొదటి స్థానం దక్కించుకోగా సీనియర్ విభాగంలో 360 డిగ్రీస్ సేఫ్టీ అస్యూరెన్స్ మోడల్ ను ప్రదర్శించి జిల్లా లో రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు.గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగింది.ప్రతిభ చూపిన విద్యార్థులను శివశివాని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# చిన్నంబావి మండలంలో కారు బైక్ ఢీ: యువకుడికి తీవ్ర గాయాలు








**చిన్నంబావి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామ సమీపంలో మంగళవారం కారు బైక్ ప్రమాదం జరిగింది. వెలగొండ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (28) అనే యువకుడు ముందుగా వెళ్తున్న కారును వెనుక నుంచి తన బైక్‌తో ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలు కాగా, సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడికి ప్రాథమిక చికిత్స అందించి హుటాహుటిన వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ వివరాలను 108 అంబులెన్స్ ఈఎంటి నరేందర్, పైలట్ రాఘవేంద్ర వెల్లడించారు.

# గంగపుత్ర కుల ప్రజాప్రతినిధుల వివరాలు పంపాలని విజ్ఞప్తి

## –గంగపుత్ర కుల సర్పంచులు, వార్డు మెంబర్లకు జిల్లా స్థాయి సన్మానం



**చిన్నంబావి: డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలానికి చెందిన వివిధ గ్రామాలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముదిరాజులు (గంగపుత్రులు) కులానికి సంబంధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు గెలుపొందిన వారి వివరాలను పంపించాలని కొప్పునూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు తెలుగు మధు ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సభా కార్యక్రమంలో, ఎన్నికల్లో విజయం సాధించిన గంగపుత్ర కుల ప్రజాప్రతినిధులను సన్మాన కార్యక్రమంతో ఘనంగా సత్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామం నుంచి గెలిచిన ప్రతినిధుల వివరాలు అవసరమని తెలిపారు.గెలుపొందిన వారి పేరు, పదవి, ఊరి పేరు, మొబైల్ నంబర్లను వాట్సాప్ ద్వారా పంపాలని కోరారు.వాట్సాప్.సంప్రదించవలసిన నంబర్: 9581275051ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గంగపుత్ర కుల బంధువులందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

క్రైస్తవుల సంక్షేమ అభివృద్ధికి తాను ఎప్పుడు కట్టుబడి ఉంటారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ క్రైస్తవుల అభివృద్ధి కోసం పాటుపడి ఉందని అందులో భాగంగానే క్రిస్మస్ వేడుకలు నిర్వహించడానికి రెండు లక్షల రూపాయలను కేటాయించిందన్నారు. క్షేత్రస్థాయిలోని చర్చలకు సైతం 30 వేల రూపాయలు మంజూరు చేసిందని నిర్వాహకులు అందుకు సంబంధించిన నిబంధనను పాటిస్తూ వాటిని బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకొని తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న చర్చిల అభివృద్ధికి తాను సహకారం అందిస్తానని నిర్వాహకులు అందరూ చర్చిల బాగు కోసం కావలసిన పనుల నివేదికను తయారు చేసేవల్సిందిగా ఆయన వారికి సూచించారు. రెండు ఎకరాల్లో క్రైస్తవ సంఘ భవన నిర్మాణం కోసం గ్రేవ్ యార్డ్ కోసం తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం జిల్లా అధికారి అఫ్జలుద్దిన్, ఉప కలెక్టర్ శ్రావ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, క్రైస్తవ సోదరులు బెంజిమెన్, జానప్ప జాన్, రాజు, గోర్లు అనిల్ గంధం బాలరాజు వేణు శ్రీకాంత్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు

## –కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి

**చిన్నంబావి, డిసెంబర్ 23:(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగ ృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి రైతుల ప్రాధాన్యతను విశదీకరించారు.సూర్యుడు, చంద్రుడు లేనిదే ధరణి ఎలా ఉండదో, అదే విధంగా రైతు లేనిదే రాజ్యం ఉండదని ఆయన పేర్కొన్నారు. "రైతు లేని రాజ్యం ఎలా ఉంటుందో ఒక్క క్షణం కూడా ఊహించలేం. అందుకే ఆనాడే లాల్ బహదూర్ శాస్త్రి 'జై జవాన్%ా% జై కిసాన్' అనే నినాదాన్ని దేశానికి అందించారు. దేశానికి జవాన్ ఎంత ముఖ్యమో, కిసాన్ కూడా అంతే ముఖ్యం. ఇద్దరూ దేశానికి రెండు కళ్లవంటివారు. ఒక్క కన్ను లేకపోయినా చూపు మసకబారుతుంది, రెండు కళ్ళు లేకపోతే ప్రపంచమే చీకటిమయమవుతుంది" అని అన్నారు.నాగలి పట్టిన రైతన్న చేతులు అలసిపోయి ఆగిపోతే ప్రపంచానికి ఆకలి బాధ అంటే ఏమిటో తెలుస్తుందన్నారు.దేశాభివ ృద్ధికి మేధావులు ఎంత అవసరమో, ప్రతి ఒక్కరి ఆకలి తీర్చేందుకు రైతు కూడా అంతే అవసరమని స్పష్టం చేశారు. నాగరికత ఎంత ముందుకు వెళ్లినా రైతు పట్టే నాగలి లేకపోతే ఏ పని జరగదని, రైతు లేనిదే ఒక్కపూట కూడా గడవదని తెలిపారు.ఎండనక, వాననక, కుటుంబమంతా రేయింబవళ్ళు కష్టపడి పంటలు పండిస్తున్న రైతన్నల సేవలు అమోఘమని కొనియాడారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులందరికీ మనసూర్తిగా క ృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రకటన విడుదల చేసినట్లు రవీందర్ రెడ్డి తెలిపారు.